# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

**ప్రచారంలో నారాయణఖేడ్ బీఆర్ఎస్ అభ్యర్థి , ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి**

నారాయణఖేడ్, నవంబర్ 16 : తొమ్మిదేండ్లలో నారాయణఖేడ్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి ఆదరించాలని నారాయణఖేడ్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం మండలం బాణాపూర్, జగన్నాథ్‌పూర్, జుజాల్‌పూర్ తదితర గ్రామాల్లో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ అధికారం చేపట్టి కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టిన విషయం ప్రజలకు తెలుసునన్నారు. ప్రతి గ్రామం ఆదర్శవంతంగా తీర్చిదిద్దిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. గత పాలకులు ఒరగబెట్టిందేమి లేదని తెలిపారు. ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమ పథకాలతో సుపరిపాలన అందిస్తూ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిపారన్నారు. మరింత అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు పరమేశ్, జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యుడు రాజు రాథోడ్, పౌర సరఫరాల విజిలెన్స్ కమిటీ సభ్యుడు చన్ బసప్ప, నాయకులు రవీందర్ నాయక్, రమేశ్ చౌహాన్, ప్రభాకర్, సత్యపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బాణాపూర్ ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి భూపాల్‌రెడ్డి

# కాంగ్రెస్, బీజేపీలకు బిగ్ షాక్



సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్, బీజేపీ నేతలు

మెదక్, నవంబర్ 16 (నమస్తే తెలంగాణ) : మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్, బీజేపీలకు బిగ్ షాక్ తగిలింది. గురువారం నర్సాపూర్‌లో జరిగిన సీఎం ప్రజా ఆశీర్వాద సభలో కాంగ్రెస్ పీసీసీ ఉపాధ్యక్ష పదవికి, పార్లమెంట్ ఇన్‌చార్జి పదవికి రాజీనామా చేసిన గాలి అనిల్‌కుమార్ సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సింగాయిపల్లి గోపి, పీసీసీ సభ్యుడు మ్యాడం బాలకృష్ణ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీకాంత్, సంగారెడ్డి జిల్లా బీజేపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే, శ్రీనివాస్ రెడ్డి, నర్సాపూర్ ఎంపీపీ జ్యోతి సురేశ్ నాయక్, నర్సింగ్‌రావులను సీఎం కేసీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్సీలు వెంకట్‌రామిరెడ్డి, రఘోత్తంరెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ హేమలతాశేఖర్‌గౌడ్, రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ దేవేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు మన్సూర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్‌గౌడ్, శ్రీధర్‌గుప్తా, ఆత్మ కమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు రాజుయాదవ్, వెంకట్‌రాంరెడ్డి, బీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేశం, జడ్పీటీసీలు పబ్బ మహేశ్, బాబ్యానాయక్, ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షుడు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రూ.3.70 లక్షల నగదు పట్టివేత

పెద్దశంకరంపేట, నవంబర్ 16 : మండల పరిధిలోని కోళ్లపల్లి టోల్‌ప్లాజా 161వ జాతీయ రహదారిపై పోలీసులు ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద తనిఖీల్లో భాగంగా గురువారం ఎలాంటి అనుమతి లేకుండా కారులో రూ.3.70 లక్షల నగదు తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. నాందేడ్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న వాహనంలో ఈ నగదును పట్టుకున్నట్లు ఏఎస్సై విఠల్ తెలిపారు. పట్టుకున్న నగదును సీజ్‌చేసి ఉన్నతాధికారులకు నివేదించామన్నారు. పోలీస్ సిబ్బంది రఘునాథ్, రాములు తదితరులు ఉన్నారు.



పెద్దశంకరంపేట : కోళ్లపల్లి టోల్‌ప్లాజా వద్ద నగదును స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు

# జోరుగా ఇంటింటా ప్రచారం



అందోల్ : జోగిపేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

అందోల్, నవంబర్ 16 : కారుగుర్తుకు ఓటేద్దాం.. క్రాంతికిరణ్‌ను గెలిపిద్దాం అంటూ బీఆర్ఎస్ నాయకులు గురువారం అందోల్-జోగిపేటలో జోరుగా ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, కౌన్సిలర్లు వార్డుల్లో తిరుగుతూ స్థానిక అభ్యర్థి చంటి క్రాంతికిరణ్‌ను భారీ మెజార్టీతో గెలిపించి, సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలని కోరారు. అందోల్-జోగిపేటలో అభివృద్ధి చేసి అందోల్ గడ్డపై మరోసారి గులాబీ జెండా ఎగురాలని అందరూ సమిష్టిగా పనిచేయాలని అన్నారు. కాంగ్రెస్ నాయకులు చెప్పే మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. గత ఐదేండ్లలో అందోల్-జోగిపేట ఎంతో అభివృద్ధి సాధించిందని తెలిపారు.

# బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

**విస్తృతంగా పర్యటిస్తున్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే కుమారుడు రోషన్ రెడ్డి**

సిర్గాపూర్, నవంబర్ 16 : మండలంలోని పలు గ్రామాల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. ఈ మేరకు ఖేడ్ ఎమ్మెల్యే ఎం. భూపాల్‌రెడ్డి తరుపున ఆయన కుమారుడు యువనేత రోషన్‌రెడ్డి,కూతురు శ్రేయారెడ్డి మండలంలోని వివిధ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ప్రచారం చేస్తున్నారు. ఈనేపథ్యంలో గురువారం మండలంలోని పెద్ద ముబారక్‌పూర్‌లో స్థానిక బీజేపీ అధ్యక్షుడు నర్వ అం జయ్య, రాములు, నవీన్, గుండయ్య, విఠల్, పండరి, జ్ఞానేశ్వర్, వీరన్న తదితర వారి కుటుంబ సభ్యులు బీఆర్ఎస్‌లో చేరగా, యువనేత రోషన్‌రెడ్డి వారికి గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. ఇందులో ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, స్థానిక ఉప సర్పంచ్ కృష్ణసాగర్, శంకర్, పార్టీ అధ్యక్షుడు సంజీవరావు తదితరులు ఉన్నారు.



సిర్గాపూర్ : చీమల్‌పాడ్‌లో బీఆర్ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువాకప్పుకున్న నేతలు

**చీమల్‌పాడ్‌లో..**

సిర్గాపూర్ మండలం చీమల్‌పాడ్‌లో ప్రచారం చేపట్టిన యువనేత రోషన్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు ప్రకాశ్, తుకారం బీఆర్ఎస్ చేరారు. అభివృద్ధి రంగంలో నారాయణఖేడ్ నియోజవర్గాన్ని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి దశదిశా మార్చారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బసిరెడ్డి, జడ్పీటీసీ రాఘవరెడ్డి, ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, అరుణ్‌రాజ్, సంజీవరావు, బస్వరాజ్, ప్రకాశ్, యాదవరావు, మారుతి, మల్లేశ్, తదితరులు ఉన్నారు.

**సంగంలో బీజేపీ నుంచి..**

సిర్గాపూర్ మండలం సంగం గ్రామంలో బీజేపీ నాయకులు శ్రీనివాస్, సంతోష్, జగతి, నర్సింహులు తదితరులు ఉమ్మడి కంగ్టి మండలం ఎంపీపీ శివాజీరావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి నాయకత్వంలో పార్టీలో పని చేసేందుకు బీజేపీని వదిలి ఇందులో చేరామని శ్రీనివాస్ పాటిల్ తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రవీందర్, జడ్పీటీసీ రాఘవరెడ్డి, ధర్మానాయక్, దత్తురావు, పండరి, తదితరులు ఉన్నారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.

NT-314452

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన

తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటి నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీస్‌లు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/ హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది. మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను '' ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రీకోర్స్ పద్ధతి లేని విధంగా'' తేది : **27 నవంబర్ 2023**న మ. **12.30** గం. నుండి మ. **3.30** గం. మధ్య (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.

రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు:

| క్ర. సం. | బ్రాంచ్ పేరు | వినియోగదారు పేరు | రుణ ఖాతా నం. | బకాయి మొత్తం | డిమాండ్ నోటీస్ తేది | స్థూల బరువు | నికర బరువు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | జహీరాబాద్ | వడ్ల కుమార్ | XXXXXXXXXX0501 | 204973 | 29-సెప్టెంబర్-23 | 60.500 | 52.500 |
| 2 | జహీరాబాద్ | గుండు సుధాకర్ | XXXXXXXXXX4155 | 177378 | 27-జూన్-23 | 47.700 | 44.000 |
| 3 | సిద్దిపేట | తూముల చందు | XXXXXXXXXX5221 | 122685 | 25-ఆగస్టు-23 | 37.150 | 32.450 |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/ వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అథారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో మ. 12.30 గం. నుండి మ.3.30 గం. మధ్య నిర్వహించబడును. సవివరమైన నియమనిబంధనల కొరకు వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను.

**అధీకృత అధికారి,యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్**